**ఇథియోపియాలో పార్లమెంట్ యొక్క ఉమ్మడి సెషన్‌ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగం (డిసెంబర్ 17, 2025)**

డిసెంబర్ 17, 2025

ప్రధాన మంత్రి ఈ రోజు ఇథియోపియన్ పార్లమెంట్ యొక్క ఉమ్మడి సెషన్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.ఇది ఇథియోపియాకు తన మొదటి ద్వైపాక్షిక పర్యటన నిర్వహిస్తున్న ప్రధాన మంత్రికి అందిన ప్రత్యేక గౌరవం.

2. ఇథియోపియా శాసన సభ్యులకు భారతదేశ ప్రజల తరపున స్నేహం మరియు సద్భావంతో కూడిన శుభాకాంక్షలను అందించడం ద్వారా ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించడం మరియు ఈ ప్రజాస్వామ్య ఆలయం ద్వారా దేశ భవిష్యత్తును రూపొందించే ఇథియోపియా యొక్క సామాన్య ప్రజలు అయిన-రైతులు, వ్యవస్థాపకులు, గర్వించదగిన మహిళలు మరియు యువతతో మాట్లాడటం తనకి దక్కిన విశేష అధికారం అని ఆయన పేర్కొన్నారు. అత్యున్నత పురస్కారం అయిన - గ్రేట్ హానర్ నిషాన్ అఫ్ ఇథియోపియాను తనకు ప్రదానం చేసినందుకు ఇథియోపియా ప్రజలు మరియు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంబంధం యొక్క ప్రాధాన్యతను అనుసరించి, రెండు దేశాల మధ్య ఎన్నో ఏళ్ల నాటి సంబంధాలు ఈ పర్యటన సమయంలో వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరుకోవడం పై ప్రధాన మంత్రి ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు.

3. భారతదేశం మరియు ఇథియోపియా మధ్య ఉన్న ప్రాచీన నాగరికత సంబంధాలను గుర్తు చేసుకుంటూ, రెండు దేశాలు తమ ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక లక్ష్యాలతో కలిపి ముందుకు సాగుతున్నాయని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, భారతదేశం యొక్క జాతీయ గీతం "వందే మాతరం" మరియు ఇథియోపియా జాతీయ గీతం రెండిటిలో తమ భూమిని తల్లిగా పేర్కొన్నాయని ఆయన తెలియజేశారు. రెండు దేశాల భాగస్వామ్య పోరాటాన్ని సూచిస్తూ, 1941 లో ఇథియోపియన్ల విముక్తి పోరాటంలో వారితో కలిసి పోరాడిన భారతీయ సైనికుల సహకారాన్ని ప్రధాన

మంత్రి పేర్కొన్నారు. ఇథియోపియన్ ప్రజల త్యాగాలను సూచించే అడ్వా విజయ స్మారకం వద్ద శ్రద్ధాంజలి ఘటించడం తనకు దక్కిన గౌరవం అని ఆయన పేర్కొన్నారు.

4. భారతదేశం-ఇథియోపియా భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి మరియు బలపరచడానికి భారతదేశం యొక్క  నిబద్ధతను ప్రధాన మంత్రి తెలియజేశారు. ఈ విషయంలో, ఇథియోపియా అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం తమ సహకారాన్ని అందించిన భారతీయ ఉపాధ్యాయులు మరియు వ్యాపారాలను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆయన డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఆవిష్కరణ రంగాలతో సహా భారతదేశం యొక్క అభివృద్ధి అనుభవాలను పంచుకున్నారు మరియు ఇథియోపియా  యొక్క ప్రాధాన్యతలకు అనుగుణంగా దాని అభివృద్ధి కొరకు మద్దతును కొనసాగించడానికి భారతదేశం యొక్క సిద్ధతను తెలియజేశారు. "వసుధైవ కుటుంబకం" [ప్రపంచం ఒక కుటుంబం] అనే సూత్రంలో ఉన్నట్లుగా మానవ జాతికి సేవ చేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను తెలియజేస్తూ, కోవిడ్ మహమ్మారి సమయంలో ఇథియోపియాకు టీకాలను సరఫరా చేయడం భారతదేశానికి దక్కిన విశేష అధికారం అని ఆయన వివరించారు.

5. దక్షిణార్ధ గోళ దేశాలుగా భారతదేశం మరియు ఇథియోపియా అభివృద్ధి చెందుతున్న దేశాలకు తమ స్వరాన్ని బలంగా వినిపించేలా ఐక్యంగా ఉండాలని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ పోరాటాన్ని బలోపేతం చేయడం కొరకు తమ సంఘీభావం వ్యక్తం చేసిన ఇథియోపియాకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

6. ఆఫ్రికన్ యూనియన్ ప్రధాన కార్యాలయం అయిన అడిస్ అబాబా ఆఫ్రికన్ ఐక్యత కలల సాకారంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, తమ అధ్యక్షత సమయంలో ఆఫ్రికన్ యూనియన్‌ను G20 యొక్క శాశ్వత సభ్యునిగా స్వాగతించడం భారతదేశం ఎంతో గౌరవంగా భావిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. తన 11 సంవత్సరాల ప్రభుత్వ పాలన సమయంలో, భారతదేశం-ఆఫ్రికా సంబంధాలు అనేక రెట్లు పెరిగాయని మరియు రెండు పక్షాలు రాష్ట్ర మరియు ప్రభుత్వ అధిపతుల స్థాయిలో 100 కంటే ఎక్కువ సందర్శనలను మార్పిడి చేసుకున్నాయని ఆయన అన్నారు. ఆఫ్రికా అభివృద్ధి పట్ల భారతదేశం యొక్క లోతైన నిబద్ధతను ఆయన ప్రతిబింబించారు  మరియు ఖండంలోని ఒక మిలియన్ శిక్షకులకు

శిక్షణ ఇవ్వడానికి "ఆఫ్రికా స్కిల్స్ మల్టీప్లయర్ ఇనిషియేటివ్"ను ప్రారంభించవలసిందిగా జోహన్నెస్‌బర్గ్ G-20 శిఖరాగ్ర సదస్సులో తాను చేసిన ప్రతిపాదనను ఆయన నొక్కిచెప్పారు.

7. భారతదేశం తన ప్రయాణాన్ని సహ ప్రజాస్వామ్యంతో పంచుకునే అవకాశం కల్పించినందుకు 'గౌరవనీయులైన స్పీకర్‌కు ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలిపారు', గ్లోబల్ సౌత్ తన భవిష్యత్తును స్వయంగా రూపొందించుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు.

అడిస్ అబాబా

డిసెంబర్ 17, 2025